ఆదిలాబాద్-మంచిర్యాల



నేటి దినపత్రిక

# సూర్య



ఆదివారం 18 ఫిబ్రవరి,2024,పేజీలు 10

◆ నిర్మల్ ◆ కొమురంభీం ఆసిఫాబాద్


## సమ్మక్క-సారలమ్మ జాతరను ఘనంగా నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్





6 లో

# ప్రభుత్వ భూములపై పట్టింపులేని అధికారులు

● శాఖల సమన్వయలోపంతో యేధేచ్ఛగా ప్రభుత్వ భూములు కబ్జాలు
● కొనసాగుతున్న నిర్మాణాలు ● నియంత్రించడంలో విఫలం అవుతున్న పట్టణ ప్రణాళిక విభాగం● ఎన్‌ఫోర్సు మెంట్ విభాగం ఉన్న ఉపయోగం సున్నా

ఆదిలాబాదు ఉమ్మడి జిల్లా ప్రతినిధి,ఫిబ్రవరి17,సూర్య మేజర్ న్యూస్



2 లో

## శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 285 వ జయంతి ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలించిన ఐటిడిఏ పిఓ ఖుష్బూ గుప్తా

**ఆదిలాబాదు,ఫిబ్రవరి17,సూర్య మేజర్ న్యూస్**

ఈ నెల 20 వ తేదీన నిర్వహించనున్న శ్రీ సంత్ సేవలాల్ మహారాజ్ 285వ జయంతి ఉత్సవాల ఏర్పాట్లను శనివారం సాయంత్రం రామ్ లీల మైదాన్ లో ఐటీడీఏ పీఓ ఖుష్బూ గుప్తా పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులు అన్ని ఏర్పాట్లు చేయాలని , శాఖల వారిగా కేటాయించిన విధులను పకడ్బందీగా నిర్వహించి విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిడి దిలీప్ కుమార్, డివైఎస్ఓ. వెంకటేశ్వర్లు, డిహెచ్ & ఎంఓ. నరేందర్ రాథోడ్, ఉత్సవ కమిటీ చైర్మన్ సురేష్, కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు ప్రేరణ అవగాహన కార్యక్రమం

### జిల్లా అదనపు పాలనాధికారి బి రాహుల్

**లక్షెటిపేట,ఫిబ్రవరి17,సూర్య మేజర్ న్యూస్**

విద్యార్థులకు. ప్రేరణ అవగాహన కార్యక్రమం. మన నైపుణ్యాన్ని ప్రదర్శించే వేదికలని, ఇలాంటి ఒత్తిడి భయానికి గురికాకుండా పదవ తరగతి పరీక్షలు రాయాలని జిల్లా అదనపు పాలనాధికారి బి రాహుల్ తెలిపారు. లక్సెట్టిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం నిర్వహించిన మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు రానున్న పదవ తరగతి పరీక్షల పట్ల అవగాహన, ప్రేరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. జిల్లా విద్యాధికారి యాదయ్య మాట్లాడుతూ రానున్న నెల రోజులు చాలా కీలకమని, పక్కా ప్రణాళికతో సిద్ధమైతే నూరు శాతం ఫలితాలు సాధ్యం అవ్వడమే కాక, అత్యుత్తమ జిపిఏ కూడా సాధించగలుగుతామని, విద్యార్థులు పరీక్షల పట్ల భయాన్ని పోగొట్టుకుని చక్కటి ప్రణాళిక ద్వారా రానున్న పరీక్షలలో అత్యుత్తమ ఫలితాలు తీసుకురావాలని దాని కొరకు విద్యాశాఖ ఎల్లవేళలా అందరికీ అందుబాటులో ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి సమన్వయకర్తలుగా స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ గంగన్న, మంచిర్యాల డిఎల్పిఓ ధర్మారాణి, లక్సెట్టిపేట మున్సిపల్ కమిషనర్ కే రాజశేఖర్,ఎంపిఓ విజయ ప్రసాద్, జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్లు చౌదరి సత్యనారాయణమూర్తి, పరీక్షల విభాగం సహాయ కమిషనర్ శ్రీ దామోదర్ రావు, డిసిఈబి సెక్రటరీ కొండు భీమ్రావు, జిల్లా సైన్స్ అధికారి ఎస్ మధు బాబు, డిసిఇబి అసిస్టెంట్ సెక్రటరీ కుమారస్వామి, ప్రముఖ సైకాలజిస్ట్ మహిపాల్, వివిధ సబ్జెక్టుల విషయ నిపుణులు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ భూములపై పట్టింపులేని అధికారులు

ప్రభుత్వ అవసరాలకు,నిరుపేదలకు చెందాల్సిన ప్రభుత్వ భూములు నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలో ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం,పట్టింపులేని తనంతో యదేచ్ఛగా కబ్జాలకు గురువుతున్నాయి.ప్రభుత్వ భూములను కాపాడాల్సిన రెవెన్యూ విభాగం ధృతరాష్ట్రుడిగా వ్యవహరించడంతో కబ్జారాయుళ్ళు మండలంలోని ప్రభుత్వ భూములను కబ్జాలు చేయడమే కాకుండా నిర్మాణాలను సైతం కొనసాగిస్తున్నారు.పట్టా భూములలో నైనా నిర్మాణాలు కొనసాగించాలంటే మున్సిపాలిటీ నుండి ముందస్తుగా అనుమతులు తీసుకోవాలనే నిబంధనలు ఉన్నప్పటికీ,నిబంధనలను కొనసాగిస్తూ నిర్మాణాలు,విక్రయాలను యదేచ్ఛగా చేస్తున్నారనే విమర్శలు సర్వత్ర వినిపిస్తున్నాయి.మరో వైపు సర్వే నంబర్ 42లో టిఎన్జీఓలకు కేటాయించిన భూములలో టిఎన్జీఓలు కాకుండా ఇతరులు కొనుగోలు చేయడమే కాకుండా నిర్మాణాలను సైతం చేస్తున్నారు.ప్రభుత్వ అసలు టిఎన్జీఓలకు కేటాయించిన భూమిలో కాకుండా ఇతర ప్రదేశాలలో నిర్మాణాలు చేపడుతున్నారనే ఆరోపణలు సైతం ప్రజలు వెలిబుచ్చుతున్నారు.రెవెన్యూ అధికారుల ఈ వ్యవహారంలో పట్టింపులేని తీరుతో వ్యవహరించడంతో పలు వివాదాలకు దారితీస్తున్నది.మరో వైపు అక్రమ నిర్మాణాలను



బేఖాతరు చేస్తూ ప్రభుత్వ భూములలో నిర్మాణాలను కొనసాగిస్తూన్నారు.ఈ లాంటి నిర్మాణాలను నిరోధించాల్సిన పట్టణ విభాగం చూసి చూడనట్లుగా వ్యవహరించడం పలు అనుమానాలకు తావిస్తున్నది.సామాన్యులు ఏవరైనా నిర్మాణాలను చేస్తున్నారని తెలిస్తే అగమేఘాల మీద వాలే మున్సిపల్ సిబ్బంది ప్రభుత్వ భూములలో కొనసాగుతున్న నిర్మాణాల వైపు కన్నెత్తి చూడడం లేదంటే వారికి చెందాల్సిన మామూళ్లు అందడంతోనే అటు వైపు వెళ్ళడంలేదని ప్రజలు బాహాటంగానే అనుకుంటున్నారు.మరో వైపు ప్రభుత్వ భూముల పరిరక్షణ కోసం మండల ఎన్ఫోర్స్ మెంట్ టీంను ఏర్పాటు చేశారు. ఈ టీంలో రెవెన్యూ,మున్సిపల్,పోలీసు,ఫైర్,రోడ్లు అండ్ భవనాల శాఖ అధికారులు ఉంటారు వీరి సమన్వయంతో ప్రభుత్వ భూములు కబ్జాలకు కాకుండా ఉండాలనే ఉద్దేశ్యంతో ఏర్పాటు చేసిన విభాగం.ఈ విభాగం ఉన్నప్పటికి శాఖల సమన్వయ లోపంతో ప్రభుత్వ భూముల కబ్జాలు కొనసాగుతూనే ఉన్నాయి.

## ఒకరిపై ఒకరు ఆరోపణలు...

ప్రభుత్వ భూములను కాపాడాల్సిన బాధ్యత రెవెన్యూ అధికారులది మాత్రమే నని మున్సిపాలిటీ అధికారులు,అనుమతులు లేకుండా కొనాసాగుతున్న నిర్మాణాలను నిలుపుదల చేయాల్సింది మున్సిపాలిటీ అధికారులేనని రెవెన్యూ అధికారులు ఒకరిపై ఒకరు నెపంతో ఉదాసీన వైఖరి అవలంబించడం వలన ప్రభుత్వ భూములు కబ్జాలకు గురికావడమే కాకుండా నిర్మాణాలను సైతం చేస్తూ అటూ ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండీ కొట్టడడమే కాకుండా ప్రభుత్వ అవసరాలకు ప్రభుత్వ భూములు లేకుండా పోతున్నాయి.

## ప్రభుత్వ రికార్డులలో మిగులు భూములు.. వాస్తవం మరోలా...

నస్పూర్ మండలం పారిశ్రామిక ప్రాంతంలో ఉండడమే కాకుండా నూతన జిల్లా కేంద్రాల సమూదాయం ఏర్పాటు కావడంతో ఇక్కడి భూములకు ఎక్కడ లేని డిమాండ్ రావడంతో భూముల ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయి. మరో వైపు నస్పూర్ జిల్లా కేంద్రంకు ఆనుకొని సర్వే నంబర్ 42లో ఎక్కువ ప్రభుత్వ భూమి ఖాళీగా ఉండడంతో అక్రమార్కులు కబ్జాల పర్వాన్ని నిలుపుదల చేయాల్సిన పట్టణ ప్రణాళిక విభాగం సైతం పూర్తి స్థాయిలో విచారణ చేయకుండానే అనుమతులను ఇవ్వడం వెనుక మామూళ్ళ బాగోతమే కారణమని ప్రజలు బాహాటంగానే అనుకుంటున్నారు.

## ప్రభుత్వ భూములలో అనుమతులెలా...?

నస్పూర్ మండలంలో సర్వే నం.18,22,36,42,72,102, 119,121,122లు ప్రభుత్వ భూములుగా రెవెన్యూ రికార్డులలో ఉన్నది.ఈ భూములు ప్రభుత్వానికి చెందిన భూములు అని తెలిసినప్పటికి పట్టణ ప్రణాళిక విభాగం వారు నిర్మాణాలకు అనుమతులు ఎలా ఇస్తున్నారనేది బేతాల ప్రశ్నగానే తోస్తున్నది.పట్టణ ప్రణాళిక విభాగం అనుమతుల కోసం చేసుకున్న ధరఖాస్తును క్షేత్ర స్థాయిలో పూర్తిగా విచారణ అనంతరమే అనుమతులు మంజూరు చేయాల్సి ఉండగా,ప్రభుత్వ భూములలో జరిగే నిర్మాణాలకు సైతం అనుమతులను మంజూరు చేయడం పలు విమర్శలకు తావిస్తున్నది. మరో వైపు రెవెన్యూ అధికారుల తీరు మరోలా ఉన్నది.ప్రభుత్వ భూములలో అనుమతులను ఇవ్వకూడదని పట్టణ మున్సిపాలిటీ అధికారులకు తెలియజేసామని చెప్పడం కొసమెరుపు.

## కోర్టు ఆర్డర్ ఉండడంతో చర్యలు తీసుకోలేకపోతున్నాం...

ప్రభుత్వ భూములలో జరుగుతున్న నిర్మాణాలను ఎందుకు నిరోధించలేక పోతున్నారనే ప్రశ్నను రెవెన్యూ ,పట్టణ ప్రణాళిక విభాగం వారిని అడిగితే కోర్టు ఆర్డర్ ఉండడం వలన ఏమి చేయలేక పోతున్నామని చెప్పడం వెనుక పరోక్షంగా కబ్జాదారులకు సహకరిస్తున్నారేమోననే అనుమానాలు కలుగుతున్నాయి.ఏది ఏమైనప్పటికి ఇప్పటికైనా రెవెన్యూ,పట్టణ ప్రణాళిక విభాగం వారు సమన్వయంతో ప్రభుత్వ భూములలో జరుగుతున్న అక్రమణలను,అక్రమ నిర్మాణాలను అదుపు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని ప్రజలు కోరుతున్నారు.ప్రజల కోరికరు ఏమేరకు తీరుస్తారో వేచి చూద్దాం...!

# కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్ష పదవిని ఎస్సీ సామాజిక వర్గానికి ఇవ్వాలి



**ఇంద్రవెల్లి,ఫిబ్రవరి17,సూర్య మేజర్ న్యూస్**

అదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్ష పదవిని ఎస్సీ సామాజిక వర్గానికి కల్పించి న్యాయం చేయాలని జిల్లా నాయకులు సోన్ కాంబ్లే జితేందర్ డిమాండ్ చేశారు.శనివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు అన్ని వర్గాల వారికి న్యాయం చేకూర్చే పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్ని కొనియాడారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావడానికి అన్ని విధాలా కష్టపడి పనిచేసిన ఎస్సీ సామాజిక వర్గానికి జిల్లా అధ్యక్ష పదవి ఇవ్వలని పార్టీ రాష్ట్ర నాయకత్వానికి కోరారు.సమావేశంలో మాజీ మండల అధ్యక్షుడు నాగొరావ్ , టిపిసిసి సోషల్ మీడియా మండల కో ఆర్డినేటర్ దవలే ప్రశాంత్,నాయకులు ప్రకాష్,దయానంద్,సుద్దోదన్,నవీన్,ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ జన్మదినం సందర్భంగా రోగులకు పండ్ల పంపిణీ



**కాగజ్ నగర్ టౌన్,ఫిబ్రవరి17,సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన%శీ% సందర్భంగా సిర్పూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ఆదేశాల మేరకు శనివారం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. పండ్ల పంపిణీ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ దస్తగిరి, కౌన్సిలర్లు ,బి ఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అంబులెన్స్ లో మగ బిడ్డను జన్మనిచ్చిన మహిళ

**ఇంద్రవెల్లి,ఫిబ్రవరి17,సూర్య మేజర్ న్యూస్**

అంబులెన్స్ లోనే పడంటి మగ బిడ్డకూ ఓ మహిళ శనివారం జన్మనిచ్చింది.మండలంలోని కేస్లాగూడ గ్రామానికి చెందిన సిడం నిలాబాయికి పురిటి నొప్పులు రావడంతో సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు.నొప్పులు అధికం కావడంతో రిమ్స్ ఆసుపత్రికి తరలించాలని అక్కడ డాక్టర్లు సూచించారు.వెంటనే



108కి ఫోన్ చేయగా సమాచారం అందుకున్న సిబ్బంది వెంటనే వచ్చి ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో పురిటి నొప్పుల అధికం కావడంతో ఈఏంటి సాయినాథ్ చాకచ్యంగా వ్యవహరించడంతో మగ బిడ్డని జన్మనిచ్చింది .తల్లి బిడ్డలు క్షేమంగా ఉన్నారని వారిని ప్రధాన ఆసుపత్రికి తరలించడం జరిగిందని కుటుంబీకులు తెలిపారు.పైలెట్ లఖన్,అశోక్ లకు కుటుంబీకులు కృతజ్ఞతలు తెలిపారు.

# పదవ తరగతి విద్యార్థులకు అల్పాహారం అందించాలని డిమాండ్

**ఖానాపూర్ టౌన్ ,ఫిబ్రవరి 17, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని మస్కాపూర్ గ్రామంలో గల జెడ్ పి ఎస్ ఎస్ పాఠశాలలో శనివారం తల్లిదండ్రుల సమావేశం నిర్వహించబడింది. తల్లిదండ్రులకు ప్రధానోపాధ్యాయులు నరేందర్ రెడ్డి, గణిత ఉపాధ్యాయుడు జాడి శ్రీనివాస్, ఇంగ్లీషు ఉపాధ్యాయుడు నరేందర్ పలు సూచనలు చేసినారు. సమావేశానికి హాజరైన తల్లిదండ్రులు సమస్యలను ప్రధానోపాధ్యాయులు దృష్టికి తీసుకు వచ్చినారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు మాట్లాడుతూ గత సంవత్సరం 10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతుల సమయంలో అల్పాహారం అందించినారని, ఈ సంవత్సరం ఎందుకు అందించడం లేదని అన్నారు.ప్రధానోపాధ్యాయులు నరేందర్ రెడ్డి అల్పార విషయమును పై అధికారుల దృష్టికి తీసుకు వెళ్తానని వారికి సమాధానం చెప్పినాడు. సోమవారం జరిగే గ్రీవెన్స్ లో పదవ తరగతి విద్యార్థులకు అల్పాహారం అందించాలని కలెక్టర్ కు వినతి పత్రం



అందజేయనున్నట్లు చిన్న రాజన్న, అమంద శంకర్, జ్ఞానేశ్వర్,బైరీ శ్రీనివాస్ తెలిపినారు. ప్రత్యేక తరగతులు ఉదయం 7:30 నుండి 9:30 వరకు సాయంత్రం 5 గంటల నుండి 6:30 వరకు నిర్వహిస్తున్నట్లు ప్రధానోపాధ్యాయులు తెలిపినారు.

# రైతు వేదికలో. రైతులకు అవగాహన సదస్సు

**- యాసంగిలో సాగులో చీడ,పీడలను నివారించాలి**

**లక్షెట్టిపేట,ఫిబ్రవరి17,సూర్య మేజర్ న్యూస్**

యాసంగి పంటల సాగులో రైతన్నలు చీడ, పీడల నివారణకు తగు చర్యలు తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారి చల్ల ప్రభాకర్ రెడ్డి రైతులకు సూచించారు. శనివారం మండలంలోని



సూరారం రైతు వేదిక లో రైతులకు యాసంగి సాగు చేస్తున్న వరి, మొక్కజొన్న పంటలలో చీడ పీడల పై అవగాహన, నివారణ చర్యలు తెలియజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. మండలంలో సాగు చేస్తున్న వరి పంట ఎక్కువగా పిలక దశ నుండి చిరుపొట్ట దశలో ఉందని, ప్రస్తుతం వరి పంటలో కాండం తొలిచే పురుగు, సల్ఫైడ్ దుష్ప్రభావం, అగ్గి తెగులు, కాండం కుళ్ళు తెగులు ఆశిస్తున్నాయన్నారు. కాండం తొలిచే పురుగు, సల్ఫైడ్ దుష్ప్రభావం, అగ్గి తెగులు కాండం కుళ్ళు తెగుళ్ల యాజమాన్యంపై రైతులు శ్రద్ధ వహించాలని, కాండం తొలుచు పురుగు (మొవ్వు చనిపోవడం) పురుగు నివారణకు తప్పనిసరిగా కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 50 ఎస్పీ 400 గ్రా.లేదా క్లోరాంట్రానిలిప్రోల్ 60 మి.లీ. లేదా టెట్రానిలిప్రోల్ 80 మి.లీ. ఒక ఎకరాకు పిచికారి చేయాలన్నారు. అగ్గి తెగులు లక్షణాలు తొలి దశలో గమినించినట్లైతే ఎకరానికి ట్రైసైక్లోజోల్+ మ్యంకోజెబ్ 500 గ్రా. లేదా ఐసోప్రోథియోలేన్ 320. మి.లీ. లేదా కాసుగామైసిన్ 500 మి.లీ పిచికారి చేయాలన్నారు. ఉధృతి అధికంగా ఉన్నట్లైతే ట్రైఫ్లాక్సీస్ట్రోబిన్ + టెబుకొనజోల్ 50% (75 డబ్ల్యూజి) 80 గ్రా. లేదా పికాక్సీస్ట్రోబిన్ 6.78% + ట్రైసైక్లోజోల్ 20:33% ఎస్పీ 400 మి.లీ. లేదా అజాక్సీస్ట్రోబిన్ 16.7% + ట్రైసైక్లోజోల్ 33:35% ఎస్పీ 200 మి.లీ. లేదా అజాక్సీస్ట్రోటెన్ 18.2% + డైఫెన్ కొనజోల్ 11.4% ఎస్.సి 200 మి.లీ. ఎకరానికి పిచికారి చేయాలన్నారు. కాండం కుళ్ళు తెగులు నివారణకు గానూ మొక్కల మొదళ్ళు తడిచేలా హెక్సాకొనజోల్ 400 మి.లీ. లేదా ప్రొపికొనజోల్ 200 మి.లీ. ఎకరానికి పిచికారి చేయాలన్నారు. సల్ఫైడ్ దుష్ప్రభావం తగ్గించడానికి పొలాన్ని వెంట్రుక మందం పగుళ్లు వచ్చేంతవరకు ఆరబెట్టి మరల నీటి తడులు ఇవ్వాలన్నారు.ఈ అవగాహన కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పీ దేవేందర్ రెడ్డి, ఏఈఓ ఇర్ఫాన యాస్మీన్, రైతులు పాల్గొన్నారు.

## సమాజ సేవకునికి హైకోర్టు న్యాయవాదుల ఘన సన్మానం

**కుబీర్,ఫిబ్రవరి 17,సూర్య మేజర్ న్యూస్**

కుబీర్ మండల కేంద్రానికి చెందిన సోషల్ జస్టిస్ ఫర్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ చైర్మన్ సాప పండరిని తెలంగాణ హైకోర్టు న్యాయవాదులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుబీర్ మండల కేంద్రంలో ముళ్ళ పొదలతో,రాళ్లతో నిండి అంత్యక్రియలను నిర్వహించలేని స్థితిలో ఉన్న స్మశాన వాటికను అభివృద్ధి పరచడంలో కీలకపాత్ర పోషించారు.అంతే కాకుండా మండల కేంద్రంలో వేసిన నాసిరకపు రోడ్లపై ఉద్యమించి అధికారులు తిరిగి రోడ్లు వేసే విధంగా కృషి చేశారు.అలాగే బ్యాంకులో వ్యవసాయదారులకు ఇన్సూరెన్స్ పై అవగాహన కల్పించడంలో కూడా వారు ముందున్నారు.అంతేకాకుండా తన గ్రామంలో కొనసాగుతున్న ఆలయాల అభివృద్ధికి విరాళాల సేకరణలో వారు చేస్తున్న సేవలను కొనియాడారు.ఈ రకంగా సమాజ సేవలో నిమగ్నమవుతున్న వారి సేవలను గుర్తించి హైకోర్టు న్యాయవాదులు దేవెళ్ళ రాఘవులు,పాతూరి శ్రీనివాస్ రెడ్డి,వి.సత్యనారాయణ బాసర సరస్వతి అమ్మవారి ఫోటోతో శాలువాతో ఘనంగా సన్మానించారు.



# రియల్ ఎస్టేట్ ధమాల్



**ఖానాపూర్ టౌన్ ,ఫిబ్రవరి 17, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలో ఒకప్పుడు మూడు పువ్వులు ఆరుకాయలుగా విరజిల్లిన రియల్ ఎస్టేట్ వ్యాపారం కరోనా తర్వాత పాతాళానికి పడిపోయింది. స్థిరాస్తులపై పెట్టుబడులు పెట్టిన రియల్ ఎస్టేట్ వ్యాపారులు లబోదిబోమంటున్నారు. లక్షల్లో లాభం వస్తుందనుకుంటే, కోట్లలో నష్టం వస్తుందని వాపోతున్నారు. ప్లాట్లు కొనుగోలు చేసిన మధ్యతరగతి ప్రజలు ఏదైనా అవసరం నిమిత్తం అమ్ముకుందామంటే కొన్న రేటు రావడం లేదని బాధపడుతున్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారము మూడు పువ్వులు ఆరు కాయలుగా విరజిల్లడానికి కారకులైన మధ్యవర్తుల పరిస్థితి అగమ్య గోచరంగా తయారయింది. ప్లాట్లను వాట్సప్, ఫేస్బుక్ ల ద్వారా ప్రచారం చేస్తూ, అమ్మకపు దారునికి, కొనుగోలుదారునికి మధ్యవర్తిగా వీరు ఉండేవారు. కానీ ప్రస్తుతం రియల్ ఎస్టేట్ ధమాల్ కావడంతో ఏమి చేయాలో అర్థం కాని పరిస్థితిలో మధ్యవర్తులు కొట్టుమిట్టాడుతున్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులకు కాసుల వర్షం కురిపించిన, మధ్యవర్తులకు, లేఖరులకు ఉపాధి అవకాశం కల్పించిన రియల్ ఎస్టేట్ వ్యాపారం ఒకేసారి పతనం కావడంతో, ఈ వ్యాపారం పైనే ఆధారపడ్డ కుటుంబాలు ఎన్నో రోడ్డున పడ్డాయి. ఖానాపూర్ మండలం లో ఉన్న చిన్న చిన్న రియల్ ఎస్టేట్ వ్యాపారులు డబ్బులు వడ్డీకి తెచ్చి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసినారు. రియల్ ఎస్టేట్ పతనం కావడంతో తెచ్చిన డబ్బులకు వడ్డీ కట్టలేక సతమతమవుతున్నారు.జెకె నగర్, హైటెక్ సిటీ, విద్యానగర్, రాజీవ్ నగర్, సుభాష్ నగర్,గాంధీ నగర్, తిమ్మాపూర్, మస్కాపూర్, సుర్జాపూర్, తర్లపాడు, సత్తెనపల్లి తదితర ప్రాంతాలలో ప్లాట్లు వేసిన రియల్ ఎస్టేట్ వ్యాపారులు లక్షల్లో లాభం వస్తుందని ఆశపడ్డారు. అంతలోనే వారి ఆశలను నిరాశ పరుస్తూ ప్రజలపై కరోనా మహమ్మరి విరుచుకు పడింది. కరోనా ప్రభావం పరోక్షంగా రియల్ ఎస్టేట్ పై పడిందని విశ్లేషకులు అంటున్నారు. కరోనా తర్వాత తమ బ్రతుకులు ఆగమైనవని వాపోతున్నారు. గతంలో గంధం దుర్గయ్య అనే వ్యక్తి మస్కాపూర్ శివారు ప్రాంతంలో ఒక ప్లాట్ కొన్నాడు. ఈ మధ్యనే వారి ఇంట్లో పెండ్లి ఉండడంతో ప్లాటు అమ్ముతానని మధ్యవర్తులు ఎంతోమందికి చెప్పినాడు. తాను కొన్న ధర కంటే 50 వేల రూపాయలు తక్కువకు అమ్ముతానని కాళ్ళు అరిగేలా తిరిగినప్పటికీ ఆయన ప్లాటు అమ్ముడుపోవడం లేదు. ప్లాటు అమ్మి పెళ్లి చేద్దామనుకుంటే, ప్లాటు అమ్ముడు పోతలేదని, పెండ్లి ఎలా చేయాలో అర్థం కావడం లేదని అన్నాడు. ప్లాట్లు కొని అవసరం వచ్చినప్పుడు అమ్ముకోవచ్చు అనే ఆలోచనతో ప్లాట్లు కొన్న వారి పరిస్థితి ఇప్పుడు అయోమయంలో పడిపోయింది. పతనమైన రియల్ ఎస్టేట్ ఎప్పుడు పుంజుకుంటుందా అని కళ్ళలో వత్తులు పెట్టుకొని ఎదురుచూస్తున్నారు. ఒకప్పుడు చిరులు కురిపించిన రియల్ ఎస్టేట్, ప్రస్తుతం కన్నీళ్లు మిగుల్చుతుండడంతో ఏమి చేయాలో అర్థం కాని పరిస్థితి రియల్ ఎస్టేట్ వ్యాపారులలో నెలకొంది.



# రిలయన్స్ సంస్థ అధ్వర్యంలో రైతులకి శిక్షణా కార్యక్రమం

**కడెం,ఫిబ్రవరి 17,సూర్య మేజర్ న్యూస్**

ధర్మాజీపేట్ గ్రామంలో డ్రీమ్ సొసైటీ ఆధ్వర్యంలో శనివారం రిలయన్స్ ఫౌండేషన్ సహకారముతో రైతులకి జీవన ఎరువులపై శిక్షణ కార్యక్రమం నిర్వహించరు. జీవన ఎరువులు అయినటువంటి



ట్రైకోడెర్మా , పిఎస్బి గురించి వారు వివరించడం జరిగింది. డ్రీమ్స్ సొసైటీ యొక్క కోఆర్డినేటర్ సంధ్య మాట్లాడుతూ రసాయనిక ఎరువులు ఎక్కువగా వాడడం వలన భూమిలో ఉన్నటువంటి చనిపోవడం జరుగుతుంది తద్వార పండగ చిన్న అటువంటి పోషకాలు సరిగ్గా అందడం లేదు అని తద్వారా పంట దిగుబడిపై ప్రభావం పడుతుంది అని అన్నారు. భూమిలో అధిక మొత్తంలో పోషకాలు కట్టేస్తే గట్టిపడిన స్థితిలో ఉంటున్నాయి. కావున పి ఎస్ బి వాడినట్లయితే ఇందులో ఉన్న బ్యాక్టీరియా భూమిలో ఉన్నటువంటి పోషకాలని కరిగించి పంటకి అందే విధంగా చేస్తుంది అని తెలపడం జరిగింది. అదేవిధంగా పి ఎస్ బి వాడే విధానం వరి పంటలలో వచ్చే వేరుకుళ్ళు, పసుపు ,అల్లం పంటలో వచ్చే దుంప కుళ్ళు నివారణకు ట్రైకోడెర్మా ఉపయోగపడుతుంది అని అన్నారు. సాయిల్ ట్రీట్మెంట్కి , సీడ్ ట్రీట్మెంట్కి ఏ విధంగా వాడాలో వివరించారు. ఈ కార్యక్రమంలో రైతులు, విడిఎఫ్ సభ్యులు, డ్రీమ్ సొసైటీ కోఆర్డినేటర్ సంధ్య పాల్గొనడం జరిగింది.

# కడం మండల కేంద్రంలో ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు

**కడెం,ఫిబ్రవరి 17,సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ రాష్ట్ర సాధకులు రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కెసిఆర్ జన్మదిన సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గం ఇంచార్జ్ బుక్య జాన్సన్ నాయక్ ఆదేశాల మేరకు శనివారం కడం మండల కేంద్రంలోని హరిత రిసార్ట్ హొటల్లో బిఆర్ఎస్ పార్టీ



ప్రజాప్రతినిధులు,నాయకులు కార్యకర్తలు కేక్ కటింగ్ చేసి స్వీట్లు పంచి సంబరాలు చేసుకున్నారు . ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కడం మండల అధ్యక్షులు జొన్నల చంద్రశేఖర్ గుప్తా,నిర్మల్ జిల్లా జెడ్పి కో ఆప్షన్ మెంబర్ ఎండి రఫిక్ అహ్మద్,రైతు బంధు సమన్వయ సమితి కడం మండల అధ్యక్షులు నల్ల జీవన్ రెడ్డి,ఖానాపూర్ ఆత్మ కమిటీ చైర్మన్ కానూరి సతీష్ , తాజా మాజీ సర్పంచులు చిన్న బెల్లాల్ గ్రామ సర్పంచ్ శ్రీకాంత్ యాదవ్,దిల్దార్ నగర్ గ్రామ సర్పంచ్ విజయ-స్టీఫెన్, కడం టౌన్ అధ్యక్షులు కే రవి, రైతుబంధు సమన్వయ సమితి గ్రామ అధ్యక్షులు చిట్టేటి ముత్తన్న,కడం మండల యూత్ అధ్యక్షులు గౌసోదిన్ (చోటు) పార్టీ సీనియర్ నాయకులు ఎండి కలీం,గంగేశ్వర్, వేణుగోపాల్ నాయక్,తిరుపతి రెడ్డి,జీల వరుణ్,జాడి నరసయ్య,బుక్య శేఖర్, ప్రజా ప్రతినిధులు,పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఏసీపీని కలిసిన

# కాంగ్రెస్ నాయకులు బండి ప్రభాకర్

**బెల్లంపల్లి టౌన్, ఫిబ్రవరి 17 సూర్య మేజర్ న్యూస్**

బెల్లంపల్లి డివిజన్కు నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఏసీపి.రవికుమార్ను కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఏసిపి మాట్లాడుతూ.డివిజన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్క రాజకీయ పార్టీ నాయకులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు, ప్రజలందరూ పోలీసు వారికి పూర్తిగా సహకరించాలని కోరారు.



నాయకులు ప్రభాకర్, రాము నాయక్, కౌన్సిలర్లు మధు, కృష్ణ, అనీఫ్ బానేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి, ఉద్యోగాల్ని అందిపుచ్చుకోండి

- జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ వెంకటరమణ
- బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కెరీర్ కౌన్సిలింగ్ అండ్ గైడెన్స్ సెల్ ఆధ్వర్యంలో అవగాహన- రిజిస్ట్రేషన్ చేసుకోండి
- ప్రిన్సిపాల్ డాక్టర్ టిఎస్ ప్రవీణ్ కుమార్

**బెల్లంపల్లి, ఫిబ్రవరి 17, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థిని విద్యార్థులు ఎంప్లాయిమెంట్ నమోదు ద్వారా ఉపాధి,



ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకోవాలని జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ వెంకటరమణ పిలుపునిచ్చారు. శనివారం బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ టిఎస్ ప్రవీణ్ కుమార్ అధ్యక్షతన కెరీర్ కౌన్సిలింగ్ అండ్ గైడెన్స్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ కాంపల్లి శంకర్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు.

### ఎంప్లాయిమెంట్ కార్డుకు దరఖాస్తు చేసుకోండి

18 సంవత్సరాలు నిండిన విద్యార్థులంతా తమ విద్యార్హతలకు అనుగుణంగా ఎంప్లాయిమెంట్ కార్డు కోసం దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ వెంకటరమణ సూచించారు. ఇది విద్యార్థులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలను చూపించడంలో కీలకమవుతుందని తెలిపారు. తమ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజి ఆధ్వర్యంలో బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

### సద్వినియోగం చేసుకోండి

ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజి వారు అందించే అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ డాక్టర్ టి.ఎస్ ప్రవీణ్ కుమార్ విద్యార్థులను కోరారు. కళాశాలకు క్రమం తప్పకుండా వచ్చి ఇక్కడ చేపడుతున్న వినూత్నమైన, విజ్ఞానాత్మకమైన కార్యక్రమాలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ టిఎస్ ప్రవీణ్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ పి. శ్రీలత, కెరీర్ కౌన్సిలింగ్ అండ్ గైడెన్స్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ కాంపల్లి శంకర్, జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ వెంకటరమణ, బెల్లంపల్లి ఎంప్లాయిమెంట్ ఆఫీస్ సిబ్బంది పవన్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆలయ కమిటీతో సమ్మక్క - సారక్క గద్దెల పరిశీలన

**లక్షెట్టిపేట,ఫిబ్రవరి17,సూర్య మేజర్ న్యూస్**

సమ్మక్క - సారక్కకు మొక్కులు తీర్చుకోవడానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని మున్సిపల్ చైర్మన్ నల్మాసు కాంతయ్య పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని ఇటిక్యాల గోదావరి ఒడ్డున ఉన్న సమ్మక్క - సారక్క గద్దెలను ఆలయ కమిటీ సభ్యులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. జాతరకు వచ్చే భక్తులు గోదావరి వద్ద జాగ్రత్తగా ఉండాలన్నారు. ప్రభుత్వం తరపున తగు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో .వైస్ చైర్మన్ పోడేటి శ్రీనివాస్ గౌడ్, డీసీఎంఎస్ చైర్మన్ తిప్పని లింగన్న, ఆలయ కమిటీ చైర్మన్ నిమ్మ రత్నాకర్, మెట్టు రాజు. సప్ప రవి. మండే రవీందర్ .చాతరాజు రాజన్న, కుమార్. నర్సయ్య, సత్తయ్య. తదితరులు పాల్గొన్నారు.



## గ్రామాలలో ప్రతి సమస్యను పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యం

**కడెం,ఫిబ్రవరి 17,సూర్య మేజర్ న్యూస్**

ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు,ఆదేశాల మేరకు కడం మండలంలోని ధర్మాజీపేట్, కొత్త మదిపడగ, నచ్చన్ ఎల్లాపూర్, మాసాయిపేట్, నర్సాపూర్, లింగాపూర్,ఏలగడప, దిల్దార్ నగర్, గ్రామాలలో సిసి రోడ్డు పనులను కడెం మండల అధ్యక్షులు తుమ్మల మల్లేష్, వివిధ గ్రామాల నాయకులు, భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో గ్రామాలను అన్ని విధాలుగా అభివృద్ధి పరుస్తామన్నారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను తమ దృష్టికి తీసుకొస్తే ఆ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మల్లేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పడిగేల భూషణ్, ముస్కు రాజు, దుర్గం రాజేష్, బుర్ర రాజ్ కుమార్,మాదాసు రాజేశ్వర్, ఇందూరు, మాదాసు నర్సయ్య, సలీం,కాంగ్రెస్ పార్టీ నాయకులు,అధికారులు, వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.




## రాష్ట్రస్థాయి ఇన్స్పైర్ మేళాకు బోథ్ మండల విద్యార్థిని ఎంపిక

**బోథ్ టౌన్,ఫిబ్రవరి 17,సూర్య మేజర్ న్యూస్**

బోథ్ మండలంలోని జెడ్పీ ఎస్ఎస్ కన్గుట్ట ప్రభుత్వ పాటశాల విద్యార్థుల ప్రాజెక్ట్ రాష్ట్రస్థాయి ఇన్స్పైర్ మేళాకు ఎంపిక అయిందని ప్రధానోపాధ్యాయులు ఇదాపు పోశెట్టి తెలిపారు. జెడ్పీ ఎస్ఎస్ కన్గుట్ట పాఠశాలకు చెందిన నల్ల రచన రూపొందించిన ప్రాజెక్టు కు గైడ్ టీచర్ గా సైన్స్ ఉపాధ్యాయుడు నిఖిలేష్ వ్యవహరించారు. ఈ సందర్భంగా విద్యార్తినిని,గైడ్ టీచర్ ను మండల నోడల్ ఆఫీసర్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇదాపు పోశెట్టి,ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు. అదేవిధంగా జాతీయ సైన్సు దినోత్సవం పురస్కరించుకొని బోథ్ లో నిర్వహించినటువంటి సైన్సు క్విజ్ పోటీలలో మండల స్థాయిలో ప్రథమంగా నిలిచిన ఈదాపు అంజిత్, ఎస్కే తానిషాలను అభినందించారు.

## ఘనంగా కెసిఆర్ 70వ జన్మదిన వేడుకలు

**రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 17, సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు 70 వ జన్మదినాన్ని పురస్కరించుకుని చెన్నూర్ నియోజకవర్గం మందమర్రి మండలం, క్యాతనపల్లి మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది, ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ నాయకుడు డాక్టర్ రాజా రమేష్ మాట్లాడుతూ ఆ భగవంతుడి ఆశిషులతో మా నాయకుడు కేసీఆర్ నిండు నూరేళ్లు సంపూర్ణ ఆరోగ్యంతో మరెన్నో జన్మదిన వేడుకలు జర్పుకోవలని యావత్ తెలంగాణ ప్రజలందరి తరఫున చెన్నూరు నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కోరుకుంటున్నాము అని అన్నారు.ఈ కార్యక్రమంలో సుదర్శన్ గౌడ్, కౌన్సిలర్స్ జాడి శ్రీనివాస్, పోగుల మల్లయ్య, పారిపెల్లి తిరుపతి, అలుగుల శ్రీలత సత్తయ్య, రెవ్వెల్లి ఓదేలు, జిలకర మహేష్, గడ్డం సంపత్, గడ్డం విజయ రాజు, మూర్తి, కో ఆప్షన్ మేంబర్ కుమార్, ఆఫీసు ఇంచార్జ్ గోపతి రాజ్యం, యువ నాయకులు రాముడి లక్షికాంత్, శేకర్, రవీందర్, శివ, కరుణాకర్, మహిందేర్ తదితరులు పాల్గొన్నారు.



### బీఆర్ఎస్. మండల కమిటీ ఆధ్వర్యంలో

## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

**లక్షెటిపేట,ఫిబ్రవరి17,సూర్య మేజర్ న్యూస్**

ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు గత పదేళ్లలో కేసీఆర్ సర్కార్ ప్రజా సంక్షేమ పాలన అందించారని మున్సిపల్ చైర్మన్ నల్మాసు కాంతయ్య పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని విశ్రాంతి భవనంలో బీఆర్ఎస్ పట్టణ, మండల కమిటీల ఆధ్వర్యంలో .కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తెలంగాణ వెనకబాటుకు కారణమైన సమైఖ్యాంధ్ర పాలకులను తరిమికొట్టి తెలంగాణను సాధించిన వీరుడన్నారు. బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా పోరాడన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పోడేటి శ్రీనివాస్ గౌడ్, డీసీఎంఎస్ చైర్మన్ తిప్పని లింగన్న, పాదం శ్రీనివాస్, కౌన్సిలర్ చాతరాజు రాజన్న, మెట్టు రాజు, శ్రీనివాస్ రెడ్డి,, గోల్కొండ సత్తయ్య, కాసు సురేష్, రాజా గురువయ్య, అన్వర్, అప్పని లింగయ్య, పెట్టేం తిరుపతి, గరిసే రవీందర్, దొంత నర్సయ్య, అశోక్, కిషన్, షాబు, జావీద్, నడిమెట్ల రాజన్న, శంకర్ రావు, గొల్ల రవీందర్, నూనె ప్రవీణ్, సతీష్ రెడ్డి. అన్వర్ .బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## మున్సిపల్ కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన కౌన్సిలర్లు

**బెల్లంపల్లి టౌన్ ఫిబ్రవరి 17 సూర్య మేజర్ న్యూస్**



నూతనంగా బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్గా బాధ్యతలు చేపట్టిన మల్లారెడ్డిని బెల్లంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేత, కౌన్సిలర్లు మర్యాదపూర్వకంగా కలిశారు. శనివారం ఆయన చాంబర్లో కలిసి బొకేను అందించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బండి ప్రభాకర్, రాము నాయక్, నీలి కృష్ణ, మాటూరి మధు, కొమ్ముల సురేష్, నాయకులు శ్రీనివాస్, వెంకటేష్ పాల్గొన్నారు.

### ఈ నెల 28 నుండి ఇంటర్మీడియట్ పరీక్షలు

## జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి ఆర్.శైలజ

**మంచిర్యాల,ఫిబ్రవరి 17,సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలో ఈ నెల 28వ తేదీ నుండి మార్చి 16వ తేదీ వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి ఆర్.శైలజ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ఈ నెల 28, మార్చి 1, 4, 6, 11, 13, 15, 18 తేదీలలో, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ఈ నెల 29, మార్చి 2, 5, 7, 12, 14,16, 19 తేదీలలో పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 20వ తేదీన మధ్యాహ్నం 3 గం?లకు జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణపై సన్నాహక సమావేశం నిర్వహించడం జరుగుతుందని, సంబంధిత అధికారులు సకాలంలో హాజరు కావాలని తెలిపారు.

## ఈవీఎంపై సెక్టార్ అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలి.జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి

**ఆసిఫాబాద్ ప్రతినిధి 17 ఫిబ్రవరి సూర్య మేజర్ న్యూస్**



పార్లమెంట్ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో సెక్టార్ అధికారులు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా అదనకు కలెక్టర్ వారి అన్నారు శనివారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టర్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ దాసరి వేణుతో కలిసి ఆదిలాబాద్ లోకసభ ఎన్నికల కొరకు జిల్లాలోని ఆసిఫాబాద్ నియోజకవర్గాల సెక్టార్ అధికారులకు ఈవీఎంపై ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సెక్టార్ అధికారులు ఈవీఎం పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో సజీవుగా సాగడంలో సెక్టార్ అధికారులు పాత్ర కీలకమైనది ఎన్నికల నిర్వహణలో భాగంగా పోలింగ్ రోజున బ్యాలెట్ యూనిట్లు కంట్రోల్ యూనిట్లు పూర్తి అవగాహన ఉండాలని పోలింగ్ రోజున పోలింగ్ కేంద్రాలలో ఈవీఎంల సమస్య తలెత్తినట్లయితే కేటాయించిన అందుబాటులో ఉన్న ఈవీఎంలను వినియోగించడం ద్వారా పోలింగ్ ప్రక్రియలో ఎలాంటి అంతరాయం లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు సెక్టార్ అధికారులు తమ పరిధిలోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి పూర్తి వివరాలతో నివేదిక అందించాలని భారత ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి పని చేయాలని తెలిపారు ఎన్నికలలో 17 సి డైరీ ప్రెసిడెంట్ అధికారి డైరీ పై అవగాహన చేసుకోవాలని అన్నారు మాస్టర్ ట్రైనర్లు ఎన్నికల సంబంధిత ప్రతి అంశంపై సెక్టార్ అధికారులకు క్షుణంగా వివరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ అధికారులు మాస్టర్ ట్రైనర్లు ఎన్నికల విభాగం అధికారులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు .



సూర్య

ఆదివారం 18 ఫిబ్రవరి, 2024

# సమ్మక్క-సారలమ్మ జాతరను ఘనంగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

**మంచిర్యాల ప్రతినిధి,ఫిబ్రవరి17,సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలో ఈ నెల 21 నుండి 24 వరకు జరుగనున్న సమ్మక్క- సారలమ్మ జాతరను అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా సకల



సదుపాయాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని గోదావరి నదితీరంలోని సమ్మక్క-సారలమ్మ గద్దెల వద్ద ఏర్పాట్లను డి.సి.పి. సుధీర్ రామ్నాథ్ కేకన్, ఎ.సి.పి. ఆర్.ప్రకాష్, మంచిర్యాల మండల తహశిల్దార్ కె.రమేష్, మంచిర్యాల



మున్సిపల్ కమీషనర్ మారుతి ప్రసాద్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జరుగనున్న సమ్మక్క-సారలమ్మ జాతరను అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి ఘనంగా నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. జాతరకు హాజరయ్యే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని, త్రాగునీరు, గద్దెల వద్ద బారికేడ్లు ఏర్పాటు చేసి భక్తుల సహాయార్థం వాలంటీర్లను నియమించాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని తెలిపారు. జాతర వద్ద ఏర్పాటు చేయనున్న వివిధ రకాల షాపుల సంబంధిత ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందని, జాతరకు భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యే అవకాశం ఉన్నందున వాహనాల నిలుపుదల కొరకు ప్రత్యేక స్థలాన్ని ఏర్పాటు చేయాలని తెలిపారు. నదీ తీరంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా గజ ఈతగాళ్ళను అందుబాటులో ఉంచడంతో పాటు అత్యవసర వైద్య సేవల నిమిత్తం ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని, పారిశుద్ధ్య నిర్వహణలో భాగంగా సిబ్బంది పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచేలా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

**ముధోల్,17ఫిబ్రవరి,సూర్య, మేజర్ న్యూస్**

మండల కేంద్రమైన ముధోల్ లోని కొలి గల్లికి చెందిన కోరి సాయి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసిందే. దీంతో శనివారం ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కష్ట సమయంలోనే ధైర్యంగా ఉండాలన్నా రు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు కోరి పోతన్న, మాజీ ఉప సర్పంచ్ మోహన్ యాదవ్, నాయకు లు సాయినాథ్,ఫీరాజి, పోతన్న, శ్రీనివాస్ ,తదితరులున్నారు.



# నైపుణ్యం పొందుతూ చదువు చెప్పడం అభినందనీయం

## జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యు) సబావత్ మోతిలాల్

**మంచిర్యాళ,ఫిబ్రవరి17,సూర్య మేజర్ న్యూస్ :**

వయోజన విద్యాశాఖ ఆధ్వర్యంలో చదువుకున్న మహిళలు కుట్టు శిక్షణ కేంద్రంలో ఉచితంగా శిక్షణ పొందుతూ నిరక్షరాస్య వయోజనులకు చదువు నేర్పించడం అభినందనీయమని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సభావత్ మోతిలాల్ అన్నారు. శనివారం జిల్లాలోని కన్నెపల్లి మండల కేంద్రంలో జిల్లా



వయోజన విద్యాశాఖ ఆధ్వర్యంలో మంచిర్యాల లయన్స్ క్లబ్ ఆఫ్ సఖి వారి సౌజన్యంతో నిరక్షరాస్యులకు, అక్షరాస్యత మహిళలకు కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ నిరక్షరాస్య వయోజనులకు చదువు నేర్పుతూ కుట్టు శిక్షణ కేంద్రంలో ఉచితంగా శిక్షణ పొంది 100 రోజులలో నైపుణ్యం సాధించాలని, కన్నెపెల్లి గ్రామాన్ని 100 శాతం అక్షరాస్యత గ్రామంగా తీర్చిదిద్దాలని తెలిపారు. అన్ని దానాల కంటే అక్షర దానం గొప్పదని, చదువు నేర్పితే అనుభవంతో పాటు సమాజంలో మంచి గుర్తింపు ఉంటుందని, కుట్టు శిక్షణ నైపుణ్యం పొందడం ద్వారా మీ కుటుంబాలకు ఆర్థికంగా చేదోడువాదోడుగా ఉంటారని అన్నారు. శిక్షణలో పొందిన నైపుణ్యాన్ని సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధి పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వయోజన విద్యా శాఖ ప్రాజెక్టు అధికారి ఏ. పురుషోత్తం నాయక్, సఖి లయన్స్ క్లబ్-మంచిర్యాల అధ్యక్షురాలు బండ శాంకరి, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.రమేష్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శారద, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులు, డి.ఆర్.పి.లు, పోకల వెంకటేశ్వర్లు, ఎర్ర సువర్ణ, కె.అశోక్ రావు, సుందిళ్ల రమేష్, కుట్టు శిక్షణ శిక్షకులు, మహిళలు పాల్గొన్నారు.

# జె కే ఏ ఐ కరాటే గ్రేడింగ్ పరీక్షలో అక్షర విద్యార్థుల ప్రతిభ

**ముధోల్,17ఫిబ్రవరి,సూర్య. మేజర్ న్యూస్**

తానుర్ మండలంలో శనివారం తెలం గాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు తేజేందర్ సింగ్ భాటియా ఆధ్వర్యంలో నిర్వహించిన జె కె ఏ ఐ కరాటే గ్రేడింగ్ పరీక్షల్లో ముధోల్ అక్షర పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి 9 మంది విద్యార్థులు రెడ్ బెల్టులను సాధించా రు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ సుభాష్ విద్యార్థులను అభినందించి స్నేహన్ కుమార్ 7వ తరగతి, దర్శిని, లక్ష్మీకాంత, ప్రజ్ఞ, సాయి తేజ, పి మహేశ్వరి, ఎం ఓంకార్ 6వ తరగతి , జె అన్వేష్ లకు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ మాట్లాడుతూ అక్షర పాఠశాల విద్యార్థులు గతంలో కూడా పలువురు విద్యార్థులు రాష్ట్రస్థాయితో పాటు అంతర్జాతీయ స్థాయిలో కూడా ఎన్నికైనట్లు గుర్తు చేశారు. విద్యార్థులు ఆటల పోటీలలో పాల్గొన్నట్లయితే మానసిక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగి ఉంటారని, ప్రతి ఒక్కరు చదువుతోపాటు ఆటల పోటీలలో పాల్గొని మంచి పేరును సంపాదించాలని అన్నారు. ఈరోజు నిర్వహించిన పరీక్షల్లో నిర్మల్ జిల్లా తానుర్, కుబీర్ ,లోకేశ్వరం, బాసర మండలాల నుంచి సుమారు 100 మందికి పైగా విద్యార్థులు పాల్గొనగా అందులో అక్షర విద్యార్థులు 9 మంది పాల్గొని 9 మంది సైతం రెడ్ బేల్ట్ సాధించడం అభినందనీయమని అన్నారు. విద్యార్థులకు కరాటేలో శిక్షణ నిస్తున్నటువంటి జిల్లా మార్షల్ ఆర్ట్స్ మాస్టర్ సాయి కృష్ణ, మాస్టర్ లింగం ఎంతో శ్రద్ధ చూపి ఉన్నత స్థాయికి తీసుకెళుతున్న తీరు అభినందనీయమని కొనియాడారు. రాబోయే రోజుల్లో ఇంకా అనేక మంది విద్యార్థులు జాతీయ స్థాయి వరకు ప్రతిభ కనబరిచి పాఠశాల మరియు తల్లిదండ్రుల పేరును నిలబెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్ లింగం,పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



సూర్య



## మహిళలు,చిన్నారుల సంరక్షణే పోలీసుల ప్రధాన ధ్యేయం

### - జిల్లా ఎస్పీ కే సురేష్ కుమార్

**ఆసిఫాబాద్ ప్రతినిధి 17 ఫిబ్రవరి సూర్య మేజర్ న్యూస్**

జిల్లా కేంద్రంలో శనివారం భరోసా కేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా ఎస్పీ కే సురేష్ కుమార్ .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల భద్రతకు భరోసనిస్తూ, బాధిత మహిళలను, పిల్లలను హక్కున చేర్చుకొని, కొండంత ధైర్యాన్నిస్తూ, మహిళలు , పిల్లల సమస్యలకు తక్షణ పరిష్కారం చూపడమే లక్ష్యంగా భరోసా సెంటర్ సేవలు అందిస్తుందని, జిల్లా ఎస్పీ సురేష్ కుమార్



అన్నారు.భరోసా సెంటర్ ద్వారా వివిధ పోలీస్ స్టేషన్‌లో నమోదైన పోక్సో , అత్యాచార కేసులలో కౌన్సిలింగ్ నిర్వహించడంతో పాటు సిడబ్ల్యుసి (చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ) ద్వారా భాదిత మహిళలకు షెల్టర్ కల్పించడం జరుగుతుందన్నారు. పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు మొదలుకొని, చివరివరకు అన్ని





తానై వెన్నంటి ఉంటూ, బాధిత మహిళలకు అండగా ఉంటుందని అన్నారు. ఈ చట్టాలన్నీ పోక్సో చట్టం పిల్లల చట్టాలకు అనుగుణంగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు.బాధితులకు భరోసా సెంటర్ అండగా ఉంటుందని వేదింపులు,అత్యాచారం,బాధిత మహిళలకు,పిల్లలకు ఒకే చోట మెడికల్,న్యాయసలహా,వైద్యం, కౌన్సిలింగ్, సైకాలజికల్ సమస్యలను ఇలా అన్ని సౌకర్యాలు ఒకే చోట కల్పిస్తూ రాష్ట్ర పోలీసు ఊమెన్ అండ్ చెల్డ్ వెల్ఫేర్ ఆధ్వర్యంలో భరోసా సెంటర్‌ను ఏర్పాటు చేయడం జరిగినది అని అన్నారు. మహిళలు పిల్లల పై జరిగే నేరాలను ,హింసను తగ్గించడమే ఈ కేంద్రం యొక్క ప్రధాన లక్ష్యం అని కావున మహిళలు,యువతులు,బాలికలు అన్యాయానికి గురైనప్పుడు భయపడొద్దని, ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ డీఎస్పీ సదయ్య, టాస్క్ ఫోర్స్ , స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రాణా ప్రతాప్, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ రమేష్, ఆసిఫాబాద్ సిఐ సతీష్, ఎస్ఐ రాజ్యలక్ష్మి, ఆర్.ఎస్.ఐ రాజేష్, ఆసిఫాబాద్ షి టీమ్ ఇంఛార్జి సునీత, కాగజ్ నగర్ షి టీమ్ ఇంఛార్జి శ్రీనివాస్, భరోసా సెంటర్ సిబ్బంది, షి టీమ్ సభ్యులు, మహిళ కానిస్టేబుల్స్ , తదితరులు పాల్గొన్నారు.

## ఆర్బిఎస్కే ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు వైద్య పరీక్షలు

**భైంసా,ఫిబ్రవరి 17,సూర్య మేజర్ న్యూస్**

భైంసా పట్టణంలోని తెలంగాణ మైనారిటీ గురుకుల పాఠశాలలో రాష్ట్రీయ బాల స్వస్థ్య కార్యక్రమం(ఆర్బిఎస్కే)లో భాగంగా పాఠశాల విద్యార్థులకు వైద్య పరీక్షలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మతిన్,పాఠశాల ప్రిన్సిపాల్ జబ్బర్,పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ గంధం సాయినాథ్,పాఠశాల ఉపాధ్యాయులు ఆజాజ్,నర్సింగ్ ఆఫీసర్ చాతరాజు దీప్తి,నర్సింగ్ సిబ్బంది కృపారాణి,పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.



## బ్యాంకర్లు నిర్దేశిత లక్ష్యాల ప్రకారం రుణాలు అందించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి





**ఆసిఫాబాద్ ప్రతినిధి 17 ఫిబ్రవరి సూర్య మేజర్ న్యూస్**

బ్యాంకర్లు నిర్దేశిత లక్ష్యాల ప్రకారం రుణాలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా అదనకు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి బ్యాంకర్ల సమీక్ష కమిటీ సమావేశానికి హాజరై వివిధ బ్యాంకుల మేనేజర్లు మెస్మా అధికారులతో సమీక్ష నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని బ్యాంకర్లకు నిర్దేశించిన రుణ లక్ష్యాలను సాధించే విధంగా కృషి చేయాలి అని తెలిపారు ఆదివాసి గిరిజనుల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి జన్మాన్ పథకంలో భాగంగా జిల్లాలోని టివి టిజి లకు 100% బ్యాంకు ఖాతాలు తెరవాలని ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం కింద గుర్తించబడిన 18 కళాకారులతో దరఖాస్తు చేసుకున్న వారిలో జిల్లా అధికారులు బ్యాంక్ అధికారులు సమన్వయంతో పనిచేసే రుణాలు అందించే దిశగా కృషి చేయాలని తెలిపారు ప్రధానమంత్రి జన్మాన్ బీమా కాదాలను 100% తెరవాలని ప్రభుత్వం నిర్దేశించిన పంట రుణాల ప్రకారం అర్హులైన రైతులకు రుణ పంపిణీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని ఆర్థికచేయుత రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు మహిళల ఆర్థిక స్వలంబన కొరకు ప్రభుత్వం స్వయం సహాయక సంఘాలకు అందిస్తున్న శ్రీనిధి ఇతర ఆర్థిక చేత రుణాలను అందించడంతోపాటు సకాలంలో రికార్డ్ చేసే విధంగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు ఈ ఆర్థిక సంవత్సరంలో 6503 కోట్ల రూపాయలు వార్షిక రుణ లక్ష్యాన్ని నిర్దేశించగా ఇప్పటికీ ఒక వెయ్యి 812 కోట్ల రూపాయల రుణ లక్ష్యాన్ని సాధించడం జరిగిందని ఇదే క్రమంలో నిర్దేశిత లక్ష్యాన్ని పూర్తిచేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ కో హనుమంతరావు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎల్ డి ఓ అనిల్ కుమార్ నాబార్డ్ డీడీఎం అబ్దుల్ రావు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సురేందర్ జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలోనూ బీజేపీ అధికారంలోకి వస్తుంది

### - జాతీయ కౌన్సిల్ సమావేశంలో జేపీ నడ్డా

**నిర్మల్ ఫిబ్రవరి 27, సూర్య మేజర్ న్యూస్**

ప్రపంచవ్యాప్తంగా మోడీ నాయకత్వం పై ప్రజల్లో నమ్మకమే బీజేపీని గెలిపిస్తుంది. ఈ క్రమంలో దేశం కోసం సంకల్పించిన అన్ని పనులు ప్రధాని మోడీ పూర్తి చేశారని బీజేపీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా అన్నారు. అలాగే తెలంగాణలో గతంలో కేవలం 7.1 శాతం ఓట్లు మాత్రమే వచ్చేవి.. తాజాగా అది 14 శాతానికి చేరుకుందని చెప్పారు.ప్రస్తుతం 8 మంది ఎమ్మెల్యేలు మాకు ఉన్నారు. అన్ని కుదిరితే త్వరలో తెలంగాణలోను ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామనే నమ్మకం నాకు ఉందని జేపీ నడ్డా చెప్పుకొచ్చారు. ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర నేతలతో పాటు బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.



# అన్నదానంలో ఆపద్బాంధవుడు ఆంజనేయులు

**భైంసా,ఫిబ్రవరి 17,సూర్య మేజర్ న్యూస్**



భైంసా ఫుడ్ బ్యాంక్ ఛైర్మన్ యం.ఆంజనేయులు శనివారం భైంసా పట్టణ సరిహద్దులలో నివసిస్తున్న నిరుపేదలకు,అనాధలకు,అభాగ్యులకు దాదాపు 160 మందికి అన్నదానం నిర్వహించారు.అంతేకాకుండా భైంసా ఫుడ్ బ్యాంక్ ద్వారా నిర్మల్ జిల్లా,నిజామాబాద్ జిల్లాలోని 12 మండలాలలో రైల్వే స్టేషన్,బస్ స్టేషన్,రోడ్డు పక్కన నివసించే అభాగ్యులకు,అనాధలకు,నిరుపేదలకు ఇప్పటివరకు సుమారుగా 15,389 మందికి అన్నదానంతో ఆకలిని తీర్చి ఆపద్బాంధవుని వలే అందరికీ ఆదర్శప్రాయంగా నిలుస్తున్నారు.

## ఏకో పార్క్ పనులను ప్రారంభించిన

# కేంద్ర బొగ్గు గని శాఖ కార్యదర్శి అమిత్ లాల్ మీనా

**శ్రీరాంపూర్, ఫిబ్రవరి 17, సూర్య మేజర్ న్యూస్:**

శ్రీరాంపూర్ ఉపరితల గని ప్రాంగణంలో ఏకో పార్కు పనులను కేంద్ర బొగ్గు గని శాఖ కార్యదర్శి అమితులాల్ మీనా, సింగరేణి చైర్మన్ అండ్ డైరెక్టర్ బలరాం తో కలిసి శనివారం ప్రారంభించారు.





అనంతరం ఉపరితల బొగ్గు గని ఆవరణలో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థలో సింగరేణి పై ఆధారపడి చాలామంది నివానిన్తున్నారని, ఆహ్లాదాన్ని పంచేందుకు సింగరేణి ఏర్పాటు చేసిన పార్కులు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ఉదయం, సాయంత్రం వ్యాయామాలు చేసుకునేందుకు పార్కులో అన్ని ఏర్పాట్లు చేస్తారని తెలిపారు. సింగరేణి ఉత్పత్తి చేసిన బొగ్గుతో విద్యుత్తు ఉత్పత్తి కేంద్రాలను సైతం ఏర్పాటు చేసిందని, దేశంలో విద్యుత్ వినియోగం రోజురోజుకు పెరుగుతుందని సోలార్, జల విద్యుత్ ఉత్పత్తి చేయాలని సూచించారు.ఈ ఏడాదిలోపు ఏకో పార్కు శ్రీరాంపూర్ ఏరియాలోని కార్మికులకు ఉపయోగంలోకి వస్తుందని తెలిపారు.ఈ పార్కు లో ముఖ్య అతిథులు మొక్కలను నాటి పర్యావరణానికి మొక్కలు ఎంతో ఆవశ్యకమని తెలియజేశారు.అలాగే ఉపరితల గని వ్యూ పాయింట్ వద్దకు వెళ్లి బొగ్గు ఉత్పత్తి చేస్తున్న పని ప్రదేశాలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్లు డి.సత్యనారాయణ రావు(ఈ అండ్ ఎం), ఎన్ వి కె శ్రీనివాస్ (ఆపరేషన్స్, పర్సనల్ ), జి వెంకటేశ్వర్ రెడ్డి ( ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్), ఏఐటీయూసీ అధ్యక్షులు సీతారామయ్య, శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ బి సంజీవరెడ్డి, జీఎం(కో ఆర్డినేషన్) ఎం.సురేష్, సింగరేణి అధికారులు, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లిలో కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలు

**బెల్లంపల్లి, ఫిబ్రవరి 17, సూర్య మేజర్ న్యూస్:**

తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు 70 వ జన్మదిన వేడుకలను బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి పట్టణ, మరియు మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు, బెల్లంపల్లి, మున్సిపల్, వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్ బెల్లంపల్లి పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్, నునెటి సత్యనారాయణ, టౌన్ జనరల్ సెక్రటరీ, రెవెల్లి విజయ్ కుమార్, పట్టణ కోఆప్షన్ నెంబర్, సాజిత్ వాజిత్, అట్టే సత్యనారాయణ రెడ్డి, ఎస్సీసెల్ ప్రెసిడెంట్ దామర కిరణ్,ఇతర మండలాల ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## - ముధోల్ మాజీ ఎమ్మెల్యే నారాయణరావు పటేల్

**ముధోల్, ఫిబ్రవరి17 ,సూర్య మేజర్ న్యూస్**

ప్రజల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని ముధోల్ మాజీ ఎమ్మెల్యే నారాయణరావు పటేల్ అన్నారు. శనివారం ముధోల్ మండలంలోని రామ్ టెక్, మచ్కల్, ముద్గల్, న్యూ ముద్గల్ గ్రామాల్లో ప్రజా ప్రతినిధులతో కలిసి అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి పాటుపడుతుందని వెల్లడించారు. గ్రామాల్లో వసతుల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని వెల్లడించారు. సిసి రోడ్లతో పాటు సైడ్ డ్రైన్ ల నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందన్నారు. అదేవిధంగా స్థానిక ప్రాథమిక పాఠశాలలో ఎంపిటిసి నిధుల ద్వారా ప్రహరీ గోడ నిర్మాణం పనులు జరుగుతున్నాయని పనులు పూర్తి చేయడానికి మరో రెండు లక్షల 50 వేల వరకు నిధులు అవసరమని వాటి మంజూరుకు కృషి చేస్తానన్నారు. పాఠశాలల్లో సైతం విద్యార్థులకు వసతుల కల్పనకు ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకుంటుందన్నారు. మురుగు కాల్వలు, సిసి రోడ్ల నిర్మాణా పనుల నాణ్యతలో రాజీపడొద్దని సూచించారు. అధికారులు సైతం పక్షపాత ధోరణితో వ్యవహరించవద్దని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఆరు గ్యారెంటీలు అందే విధంగా చూడాలని కార్యకర్తలకు సూచించారు. పార్టీలకు అతీతంగా ప్రజలకు మేలు చేసే విధంగా పనిచేయాలన్నారు. గ్రామాల అభివృద్ధి పాటుపడతానని పేర్కొన్నారు. కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ వారికి అండగా ఉంటానని అన్నారు. ఎంపిటిసి ఆత్మ స్వరూప్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ ఆనందరావు పటేల్, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శంకర్ చంద్రే, ముత్యం రెడ్డి, ముధోల్ మండల ఇంచార్జ్ రావుల గంగారెడ్డి, ఎంపీటీసీ సభ్యులు ఆత్మ స్వరూప్, కాంగ్రెస్ నాయకులు ప్రేమ్ నాథ్ రెడ్డి, కిషన్ పతంగే, కిషన్ పటేల్, ఎం.ఏ. అజీజ్, భుజంగరావు పటేల్, కేర్బా, వెంకటేష్ జిందంవార్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీలో బిఆర్ఎస్ నాయకుల చేరిక

**ముధోల్, ఫిబ్రవరి17,సూర్య మేజర్ న్యూస్**

ముధోల్ మండలంలోని చించాల గ్రామపంచాయతీ అనుబంధ గ్రామమైన పిప్రి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు రవీందర్ రెడ్డి శనివారం మాజీ ఎమ్మెల్యే నారాయణరావు పటేల్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం నిబద్ధతతో పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ ఆనందరావు పటేల్, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శంకర్ చంద్రే, ముత్యం రెడ్డి, ముధోల్ మండలం ఇంచార్జ్ రావుల గంగారెడ్డి, ఎంపీటీసీ సభ్యులు ఆత్మ స్వరూప్ కాంగ్రెస్ నాయకులు ప్రేమ్ నాథ్ రెడ్డి, కిషన్ పతంగే, కిషన్ పటేల్, ఎం.ఏ. అజీజ్, భుజంగరావు పటేల్, కేర్బా, వెంకటేష్ జిందంవార్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## పదవి విరమణ పొందబోతున్న అధికారికి సన్మానం

**మందమర్రి టౌన్, ఫిబ్రవరి 17, సూర్య మేజర్ న్యూస్.**

సింగరేణిలో ఎస్ఓటు డైరెక్టర్ పిపి గా విధులు నిర్వహిస్తూ ఈనెల 29 తారీకు పదవీ విరమణ పొందబోతున్న జి నాగేశ్వరరావు శనివారం ఏరియాను సందర్శించిన సందర్భంగా మందమర్రి ఏరియా జిఎం కార్యాలయంలో ఏరియా జనరల్ మేనేజర్ ఏ మనోహర్ జిఎం కార్యాలయ అధికారులు ఆయనకు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో ఘనంగా సన్మానించి మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా ఏరియా జిఎం మనోహర్ మాట్లాడుతూ సిఎంఓ గా సింగరేణికి ఆయన చేసిన సేవలను జీఎం కొనియాడారు. గతంలో ఏరియాలో కాసీపేట గని మేనేజర్ గా, కాసీపేట గ్రూప్ ఏజెంట్ గా, ఆర్ఎస్ కోల్ వాషరి ప్లాంట్ ఇంచార్జ్, ఏరియా రక్షణ అధికారిగా ఆయన చేసిన సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్ఓటు జిఎం రాజేశ్వర్ రెడ్డి, కేకే గ్రూప్ ఏజెంట్ రామదాసు, ఈ అండ్ ఎం ఏజిఎం నాగరాజు, ఐఈడి డిజిఎం రాజన్న, ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, ఎఫ్ అండ్ ఏ డిజిఎం ఆర్వీఎస్కే ప్రసాద్, ఏరియా రక్షణ అధికారి రవీందర్, ఏరియా సర్వే అధికారి ఉజ్వల్ బందోపాధ్యాయ, ఎస్టేట్ అధికారి మైత్రేయ బంధు, క్వాలిటీ ఇంచార్జ్ ప్రదీప్ లు పాల్గొన్నారు.



# ఓరల్ డిప్యూటేషన్లను రద్దు చేయాలి

**నిర్మల్ ఫిబ్రవరి 27, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న 100 మంది ఉపాధ్యాయుల ఓరల్ డిప్యూటేషన్‌లను రద్దు చేయాలని ఎస్ఎఫ్ఎస్ఐ జిల్లా అధ్యక్షులు నవీన్ డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలో ఆయన మాట్లాడుతూ అవసరం లేకపోయినా గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణ ప్రాంతాలకు రాజకీయ ఉన్నతాధి, కారంల అండదండలతో వచ్చిన రూరల్ డిప్యూటేషన్ను రద్దు చేయాలని అన్నారు. వీటిని రద్దు చేయకుంటే ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.




# పెంబిలో కెసిఆర్ జన్మదిన వేడుకలు

**పెంబి, ఫిబ్రవరి 17, సూర్య మేజర్ న్యూస్:**



రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదినం వేడుకలను పెంబి మండల కేంద్రంలో జరిపారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో బిఆర్ఎస్ నాయకులు ప్రభుత్వ ఆసుపత్రిలో రోగాలకు పండ్లను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ పూర్ణ చందర్ గౌడ్, నాయకులు గోదూరి సరోజ, సుతారి మహేందర్,సోన్న రాజేందర్, రియాజ్, సైఫ్ ఆలీ, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ చౌరస్తాగా నామకరణం చేయాలి

**నిర్మల్ ఫిబ్రవరి 17, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ పట్టణంలోని ట్యాంక్ బండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం ఎదురు గల చౌరస్తాకు అంబేద్కర్ చౌరస్తాగా ఏర్పాటు చేయాలని యువజన సంఘం ఆధ్వర్యంలో శనివారం మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఈ చౌరస్తాకు అంబేద్కర్ చౌరస్తాగా నామకరణం చేస్తామని తెలిపారు. అయితే దానిని అమలు చేయలేదని అన్నారు. లేనియెడల ఆందోళన చేపడుతామని పేర్కొన్నారు.



# ఉపాధ్యాయురాలిని సన్మానించిన గ్రామస్తులు

**నిర్మల్ ఫిబ్రవరి 17, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ మండలంలోని అక్కాపూర్ గ్రామ ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయురాలు కరుణ ను శనివారం గ్రామస్తులు సన్మానించారు. అనివార్య కారణాలవల్ల ఆమె పాఠశాలకు 6 నెలల సెలవు తీసుకుంది. విద్యార్థుల చదువు దెబ్బతినకుండా ఆమె సొంత డబ్బులు చెల్లించి ఓ విద్యా వాలంటీరను ఏర్పాటు చేసింది. దీంతో గ్రామస్తులు ఆమెను సన్మానించి అభినందించారు. ఇందులో హెచ్ఎం సుదర్శన్ ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.



# పదవ తరగతి విద్యార్థుల ఇంటర్నల్ మార్క్స్ పరిశీలన

**భైంసా,ఫిబ్రవరి 17,సూర్య మేజర్ న్యూస్**

భైంసా పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశుమందిర్ పులేనగర్ పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థుల ఇంటర్నల్ మార్క్స్, ప్రాజెక్టులు,మార్క్స్ లిస్ట్ లను ప్రభుత్వం నియమించిన కమిటీ సభ్యులు పాఠశాలకు వచ్చి పరిశీలించి,సంతృప్తిని వ్యక్తం చేశారు.ఇందులో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు పి.సరిత,స్కూల్ అసిస్టెంట్ లు జి. రాజేశ్వర్,పి. శ్రీనివాస్, అనంతరం వెరిఫికేషన్ సర్టిఫికెట్లను పాఠశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ సట్ల పోతన్న అందజేశారు.ఇందులో పదవ తరగతి ఆచార్యులు జె .సుధాకర్,బి.దత్తాత్రి,శిరోమని,అవదూత్,ప్రకాష్,అనిల్ కుమార్,శంకర్,లక్ష్మణ్,కార్తీక్ పాల్గొన్నారు.



# పదవి విరమణ పొందిన సర్పంచ్ కు ఘన సన్మానం

**పెంబి, ఫిబ్రవరి 17, సూర్య మేజర్ న్యూస్:**

పెంబి మండలంలోని మందపల్లి గ్రామ సర్పంచ్ చెరుపూరి సుధాకర్ ను మందపెల్లి గ్రామ ప్రభుత్వ



ఉన్నత పాఠశాల సిబ్బంది శనివారం ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అంకం గంగాధర్ మాట్లాడుతూ మాజీ సర్పంచ్ సుధాకర్ చేసిన సేవలను కొనియాడారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని, పాఠశాలకు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.రాజేశ్వర్, ఉన్నత పాఠశాల సిబ్బంది, ప్రాథమిక పాఠశాల సిబ్బంది, గ్రామస్తుడు శేఖర్, రిటైర్డ్ ఉపాధ్యాయులు వెంకన్న, పంచాయతీ సెక్రటరీ సుజాత, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# కులగణనకు ఆమోదం తెలపడం శుభపరిణామం

**నిర్మల్ ఫిబ్రవరి 17, సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణా రాష్ట్ర అసెంబ్లీలో తెలంగాణ రాష్ట్రంలో కులగణన చేపట్టడానికి ఆమోదం తెలపడం చరిత్రాత్మక నిర్ణయమని టి.పి.సి.సి. ప్రచార కమిటీ సంయుక్త కన్వీనర్ ఎంబడి.రాజేశ్వర్ అన్నారు. శనివారం నిర్మల్ జిల్లా కేంద్రంలో ఆయన మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటుందన్నారు. రాబోయే రోజుల్లో అన్ని వర్గాల వారికి అభివృద్ధి ఫలాలు అందనున్నాయన్నారు.



# అల్లుకున్న ప్రమాదం..

## సెల్ ఫోన్ టవర్ పైకి చెట్ల తీగలు

**నిర్మల్ ఫిబ్రవరి 17, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం వెనుక గల ఓ సెల్ టవర్ ప్రమాదకరంగా మారింది.నిర్వాహకులు సెల్ టవర్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాల్సి ఉండగా, వారు నిర్లక్ష్యంప్రదర్శించడంతో చెట్ల తీగలు టవర్ పైకి పారుకుంటూ వెళ్లాయి. దీంతో సిబ్బంది మరమత్తులు చేసేసమయంలో తీగలు చుట్టుకుని పెను ప్రమాదం జరిగే అవకాశాలున్నాయి. సంబంధిత అధికారులు తక్షణమే చెట్ల తీగల తొలగించాలని కోరుతున్నారు.



## బదిలీపై వెళ్తున్న మున్సిపల్ కమిషనర్, మేనేజర్ నాగరాజ్ కు ఘనంగా సన్మానం

**రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 17, సూర్య మేజర్ న్యూస్**



క్యాతనపల్లి పురపాలక సంఘం మున్సిపల్ కమిషనర్ జి.వెంకట్ నారాయణ, మున్సిపల్ మేనేజర్ కీర్తి నాగరాజును బదిలీ పై వెళ్లడం జరిగింది, ఈ సందర్భంగా వారిని వార్డ్ కౌన్సిలర్లు, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది శనివారం ఘనంగా సన్మానించడం జరిగింది, ఈ సందర్భంగా వివిధ వార్డు కౌన్సిలర్లు మాట్లాడుతూ మేజర్ గ్రామ పంచాయితీ నుండి క్యాతనపల్లి మున్సిపాలిటీగా మారిన అతి తక్కువ సమయంలోనే మంచిర్యాల జిల్లాలోని అభివృద్ధి పదములో ముందుకు నడిపించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, వివిధ వార్డు కౌన్సిలర్లు, ఆర్పీలు,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## బీసీ కులగణన చట్టబద్ధతపై ముందడుగు

**మందమర్రి టౌన్, ఫిబ్రవరి 17, సూర్య మేజర్ న్యూస్.**

బీసీలు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న కులగణనకు ముందడుగు పడింది. తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలలో బీసీల కుల గణన సమగ్ర బిల్లు ఏకగ్రీవ తీర్మానం ఆమోదించిన సందర్భంగా మేమంతో మాకంతా అంటూ నినాదాలతో మందమర్రి పట్టణ బీసీ సంక్షేమ సంఘం వారు హర్షం వ్యక్తం చేశారు. బీసీ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశం లో బిసి జిల్లా యువజన సంఘం ఉపాధ్యక్షుడు, యూత్ కాంగ్రెస్ నాయకులు రాయబారపు కిరణ్ మాట్లాడుతూ శనివారం అసెంబ్లీలో బీసీ విభజన బిల్లు అమోధమైన సందర్భంగా రాష్ట్రంలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చేపట్టడం ద్వారా బీసీల లెక్క తేలనుందని, జనాభాలో 50 శాతానికి పైగా ఉన్నోళ్లేనే పాలకులుగా చేయడమే లక్ష్యంగా బీసీలకు సామాజిక విద్యా ఉద్యోగ రాజకీయ ఆర్థిక ఉపాధి అవకాశాలలో మేమంతో మాకంతా అనే విధంగా వాటా దక్కుతుందని అన్నారు. ఎన్నో పోరాటాల ఫలితంగా శనివారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి ఆమోదం పొందడం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, చెన్నూరు నియోజకవర్గం ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి, జాతీయ బీసీ సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్, జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు చంద్ర మోహన్ గౌడ్ ఉదారి, బీసీ యువజన జిల్లా అధ్యక్షులు రాంశెట్టి నరేందర్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ చెన్నూర్ నియోజకవర్గ ఇంచార్జ్ బత్తుల సతీష్, బీసీ మండల ఇంచార్జ్ ఎండి జమాల్, శ్రీనివాస్, చోటు, వినయ్, నిఖిల్, రాజు, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



## నర్సరీల్లో మొక్కల సంరక్షణకు చర్యలు తీసుకోవాలి మండల ఎంపీడీఓ ఎన్ రాజేశ్వర్

**మందమర్రి, ఫిబ్రవరి 17, సూర్య మేజర్ న్యూస్.**

మండల వ్యాప్తంగా ఉన్న నర్సరీల్లో రానున్న వేసవిలో ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని, నర్సరీలలో మొక్కలను సంరక్షించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని మండల ఎంపీడీఓ ఎన్ రాజేశ్వర్ సూచించారు. శనివారం మందమర్రి మండలంలోని చిర్రకుంట, ఆదిల్ పేట గ్రామపంచాయతీలలోని నర్సరీలలోని మొక్కలను వాటి సంరక్షణకు చేపట్టిన చర్యలను ఆయన పరిశీలించి, రానున్న వర్షాకాలంలో హరిహారంలో మొక్కలు నాటే కార్యక్రమానికి సరిపడా మొక్కలు సిద్ధం చేయాలని నర్సరీ నిర్వాహకులకు పలు సూచనలను అందజేశారు. అనంతరం మండల గ్రామ పంచాయతీలలో నిర్వహిస్తున్న మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకం కింద చేపడుతున్న పనుల రికార్డులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవికాలం ఎండలు ముదురుతున్నందున ముందుగా పనికి రావాలని ఉపాధి హామీ కూలీలకు సూచించారు. అనంతరం నూతనంగా మండల ఎంపిడిఓ గా బాధ్యతలు స్వీకరించిన ఎన్ రాజేశ్వర్ ఆదిల్ పేట గ్రామంలోని మండల ఎంపిపి గుర్రం మంగ స్వగృహంలో ఆమెను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంపిపి గుర్రం మంగ శ్రీనివాస్ గౌడ్ దంపతులు ఎంపీడిఓ రాజేశ్వర్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపిఓ బి బీరయ్య, ఈజిఎస్ ఏపిఓ రజియా, టిఏ లు, ఎఫ్ఏ లు తదితరులు పాల్గొన్నారు.



## సింగరేణిలో కొత్త గనులు కేటాయించాలి

**శ్రీరాంపూర్, ఫిబ్రవరి 17, సూర్య మేజర్ న్యూస్:**

సింగరేణిలో కాలక్రమేనా భూగర్భ గనులు మూతపడుతున్న నేపథ్యంలో నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించాల్సిన అవసరాన్ని గుర్తించి సింగరేణిలో, కొత్త గనులు కేటాయించాలని ఐ ఎన్ టి యు సి సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్, ఆదేశానుసారం శనివారం శ్రీరాంపూర్ ఏరియా ఉపాధ్యక్షుడు జెట్టి శంకర్రావు శనివారం శ్రీరాంపూర్ పర్యటనకు వచ్చిన, కేంద్ర బొగ్గు శాఖ కార్యదర్శి అమిత్ లాల్ మీనా, సీఎండీ బలరాంకి వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానంగా కాంట్రాక్ట్ కార్మికుల జీతభత్యాలు, యాక్సిడెంటల్ కాంపన్సేషన్ పెంచాలని,స్థానికులకే ఉద్యోగాలు ఇవ్వాలని, డిఎంఎఫ్టీ,సిఎస్ఆర్ నిధులు అధిక శాతం సింగరేణి ప్రాంతాలకే కేటాయించాలని, సొంత ఇంటికి 250 గజాల స్థలం కేటాయింపు, 20లక్షల్యాల వడ్డీ లేని రుణం,పెర్క్స్ పై ఇన్కమ్ టాక్స్ రద్దు, విశ్రాంత కార్మికులకు సిపిఆర్ఎమ్ఎస్ ను 8 లక్ష్యాల నుండి పెంచడం లాంటి తదితర సమస్యల పరిష్కరించాలని వినతి పత్రంలో కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు సి హెచ్ భీంరావు, గరిగే స్వామి, కళావేణ శ్యామ్ ,పేరం రమేష్, తిరుపతి, రాజు తదితరులు పాల్గొన్నారని తెలిపారు.



## వైకుంఠధామన్ని పరిశీలించిన మున్సిపల్ అధికారులు

**నిర్మల్ ఫిబ్రవరి 17, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా కేంద్రంలోని శివాజీ చౌక్ వద్ద ఉన్న వైకుంఠధామాన్ని మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్ కమిషనర్ సివిఎన్ రాజుతో కలిసి శనివారం సందర్శించారు. నూతనంగా నిర్మాణం చేసిన స్మశాన వాటికలో స్నానపు గదులు, మూత్ర శాలలు పరిశీలించారు. దహన సంస్కరణలకు వచ్చే వారికి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రకాల మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని సిబ్బందికి సూచించారు. ఇందులో మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.



## త్రిగుణ చిత్రంలో నటించేందుకు ఈనెల 18న ఆడిషన్స్

**నిర్మల్ ఫిబ్రవరి 17, సూర్య మేజర్ న్యూస్**



త్రిగుణ అనే తెలుగు చలన చిత్రంలో నటించేందుకు ఆసక్తి గల కళాకారులకు ఈనెల 18న ఆడిషన్స్ నిర్వహిస్తున్నట్లు చిత్ర దర్శకులకు కొప్పుల చిన్నయ్య శనివారం ఓ ప్రకటన తెలిపారు. నిర్మల్ పట్టణంలోని గొల్లపేట్ అంబేద్కర్ విగ్రహం పక్కనగల జీఆర్బి అపార్ట్మెంట్స్ రూమ్ నెం 101లో గల తెలంగాణ మూవీ అండ్ టీవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ భవనంలో రేపు ఆదివారం ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఆడిషన్స్ జరుగుతాయని తెలిపారు.

## మహిళా డిగ్రీ కళాశాలను మరోచోటికి మార్చాలి

**నిర్మల్ ఫిబ్రవరి 17, సూర్య మేజర్ న్యూస్**

మహిళా గురుకుల డిగ్రీ కళాశాలను మరోచోటికి మార్చాలని నిర్మల్ పట్టణంలోని కమలానగర్ కాలనీవాసులు శనివారం అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ను కోరారు. విద్యార్థినిలు ఎక్కువ మంది ఉండడంతో స్నానం చేసిన నీళ్లు, వ్యర్థాలు కాలనీలోకి వస్తున్నాయి. దీంతో దోమలు వృద్ధి చెంది జ్వరాల బారిన పడుతున్నారని ఆయనకు తెలిపారు. ఇప్పటికైనా ఈ కళాశాలను మరోచోటికి మార్చాలని కాలనీ వాసులు ఆయనకు వేడుకున్నారు.

